www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
సోమవారం | 09 | ఫిబ్రవరి | 2026
పేజీలు : 6

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



ప్రచారంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క

6 లో

# ఎర్రబారిన ఏదులాపురం





**-సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ**
**-ర్యాలీలో పాల్గొన్న నారాయణ, బాగం, దండి**

ఏదులాపురం పుర వీధులు ఎర్రబారాయి. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ టాప్ జీప్‌పై సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ తదితరులుండగా పలు వార్డుల్లో తిరిగి సిపిఐ కంకి కొడవలి గుర్తుకు ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ ర్యాలీతో దారులన్ని అరుణ వర్ణాన్ని పులుముకున్నాయి. ఎటు చూసినా అరుణ వర్ణమే కనిపించింది. సిపిఐ ర్యాలీతో ప్రత్యర్థుల్లో ఓటమి భయం పట్టుకుంది. నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ఈ ప్రాంతాభివృద్ధికి కృషి చేసిన సిపిఐని ఆదరించాలని కోరారు. ప్రతి బజారులోనూ ప్రజలు ఎదురెగి స్వాగతం పలికారు. మాకు అండగా ఉండే మీకు మేము అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు.

-ప్రజాపక్షం/ఖమ్మం రూరల్



2 లో

## ఇక సంప్రదింపులు.. ప్రలోభాలు..!



**-నేటితో బహిరంగ ప్రచారానికి తెర**

ప్రజాపక్షం/ ఖమ్మం : మున్సిపల్ ఎన్నికల్లో ప్రచార ఘట్టానికి సోమవారంతో తెరపడనుంది. ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి బహిరంగ ప్రచారానికి తెర పడనుంది. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి బహిరంగ ప్రచారం నిలిపివేయనున్నారు. ఇక సంప్రదింపులు, ప్రలోభాల పర్వం ప్రారంభం కానుంది. నామినేషన్ నాటి నుండి ప్రారంభమైన ప్రలోభపర్వం చివరి రెండు రోజులు గెలుపోటములను ప్రభావితం చేస్తాయన్న ఆలోచనలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఉన్నారు. ఇంటింటికి తిరిగి ఓట్లు అడగడంతో పాటు ఓటర్లు, ఆ ప్రాంత చోటామోటా నాయకులతో సంప్రదింపులు జరిపి ఓటర్లను తమవైపుకు తిప్పుకునే ప్రయత్నం చేయడంలో అభ్యర్థులు నిమగ్నమయ్యారు. నయానో భయానో కాదంటే కాసులతోనో వారిని ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. అన్ని ఎన్నికల మాదిరే ఈ ఎన్నికల్లోనూ ప్రలోభ పర్వం ఉండనే ఉంది. ఎన్నిక ఎన్నికకు ఓటు రేటు పెరుగుతుంది. పంచాయతీ ఎన్నికలను తలదన్నే రీతిలో మున్సిపల్ ఎన్నికల్లో పంపిణీ ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఓటుకు ఐదువేల రూపాయలు పంపిణీ చేశారని ప్రత్యర్థి మరో వెయ్యి

మిగతా 2లో..

## మేయర్ పీఠం సిపిఐదే..







**- అభివృద్ధిని చూసి ఓటేయ్యండి**
**- ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు**
**- ప్రలోబాలతో సిపిఐని ప్రజల నుండి దూరం చేయలేరు : కూనంనేని**

ప్రజాపక్షం/కొత్తగూడెం : సిపిఐ అభ్యర్థులను గెలిపించడం ద్వారా కార్పోరేషన్ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, అవినీతి రహిత పాలన కేవలం కమ్యూనిస్టులతోనే చేకూరుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం

మిగతా 2లో..

# ప్రజాసేవకులకు ఓట్లు వేయండి









**-అవకాశ వాదానికి తావివ్వకండి**
**-ప్రజలకు అండగా ఉండేది కమ్యూనిస్టులే**
**-సిపిఐ జాతీయ నాయకులు కె. నారాయణ**

**ప్రజాపక్షం/ ఖమ్మం రూరల్ :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజా సేవకులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ డా॥ కె. నారాయణ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అవకాశవాదులకు తావివ్వకుండా అభివృద్ధికాముకులకే ఓట్లు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో నారాయణ ఆదివారం ప్రచారం నిర్వహించారు. డప్పుకొట్టి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేడ్కర్‌కు పూలమాలలు వేసిన అనంతరం ఆయన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు వార్డుల్లో జరిగిన ప్రచార సభల్లో ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతాభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత సిపిఐకు దక్కుతుందన్నారు. కమ్యూనిస్టులు కరపత్రాలతో ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కానీ ఇతర పార్టీలు కరెన్సీ నోట్లతో ప్రజలను కొనుగోలు చేయాలని చూస్తాయని నారాయణ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల పుణ్యమా అని ఈ ప్రాంతం గురించి తెలియనటువంటి వారు ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు అడుగుతున్నారని అనేక దశాబ్దాల పాటు ఈ ప్రాంతానికి ఏమి చేశారో సమాధానం చెప్పాలని నారాయణ నిలదీశారు. శాసనసభలో ఒక శాసన సభ్యుడు సిపిఐకి ఉంటే ప్రజాసమస్యలపై గళమెత్తుతూ పరిష్కారానికి కృషి చేస్తున్నారని, కాకుల్లో కోకిల్లా శాసనసభలో సాంబశివరావు వ్యవహరిస్తున్నారని నారాయణ తెలిపారు. ప్రతి ఎన్నికకు పార్టీలు మార్చేవారు ప్రజలకు సేవ చేయరని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు మారే వారి స్థానం ఎప్పుడు ఎక్కడ ఉంటుందో తెలియదని కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థులకు మాత్రం ఒకే చోట స్థానం ఉటుందని ఆయన అన్నారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసమే పనిచేసే కమ్యూనిస్టు పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఈ ప్రాంత ప్రజలపై ఉందన్నారు. ఏ కష్టమొచ్చినా గుర్తుకు వచ్చేది కమ్యూనిస్టులేనని ఎన్నికల సమయంలోనూ గుర్తుంచుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భూ ఆక్రమణదారులు, కబ్జారాయుళ్లు, అవకాశవాదులు ఎన్నికల సమయంలో వస్తుంటారని ఎన్నికలు అయిపోగానే వారికి ఇచ్చిన హామీలు, చెప్పిన మాటలు గుర్తుండవని నారాయణ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలంలో పలు కాలనీలను తొలగించాలని పాలకులు ప్రయత్నించినప్పుడు అడ్డుపడి ప్రజల పక్షాన నిలబడి పోరాడింది సిపిఐ మాత్రమేనని ఆయన తెలిపారు. కంకి కొడవలి గుర్తుకు ఓటు వేస్తేనే ప్రజలకు రక్షణ అని ఆయన స్పష్టం చేశారు. పార్టీలు మారే వారితో ప్రజలకు లాభం లేదని పార్టీలు మారేవారు పోతపాలు లాంటి వారని, పార్టీలు మారే వారు డబ్బా పాలు లాంటి వారని ఏ పాలు శ్రేష్టమైనవో ప్రజలే తేల్చుకోవాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. సిపిఐ గెలుపును ఎవరు నిలుపుదల చేయలేరని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, మిడికంటి వెంకట రెడ్డి, మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు దండి రంగారావు, మిడికంటి ధనలక్ష్మి, చెరుకుపల్లి పవిత్ర, మామిళ్ల శ్రీనాథ్‌రెడ్డి, దండి శ్రీజ, మిడికంటి అరుణశ్రీ, గుదె వీరభద్రం, చెరుకుపల్లి రజని, సత్తి శ్రీలక్ష్మి, నునావత్ పాండురంగా తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ మద్దతుదారులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# ఇక సంప్రదింపులు.. ప్రలోభాలు..!





(మొదటిపేజీ తరువాయి)
కలిపి పంపిణీ చేసేందుకు సిద్దమయ్యారని సమాచారం. రాజకీయ పార్టీలు అర్థబలం కలిగిన నేతలను ఎంపిక చేయడంతో పంపిణీకి ఎవరు వెనకాడడం లేదు. ఇప్పటికే కొందరు వార్డు సభ్యులు లక్షలాది రూపాయలు ఖర్చు చేశారు. ఎన్నికలకు ఒక రోజు ముందు ఇంటింటికి తిరిగి గుర్తును చెబుతూ డబ్బులు పంచే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లోనూ కాసులు గలగలలాడే పరిస్థితి కనిపిస్తుంది. చేసిన సేవలు, ఇప్పటి వరకు నిర్వహించిన ప్రచారం, ఇచ్చిన హామీలు ఏమి లెక్కకు రావని కేవలం ఓటర్లను ప్రలోభం చేసే దానిపైనే గెలుపోటములు ఆధారడి ఉంటాయని అంచనా వేస్తున్నారు. అందుకు అనుగుణంగా ప్రత్యర్థికి మించి ప్రలోభాల పర్వంలో ముందుం డాలని బరిలో నిలిచిన అభ్యర్థులు ప్రయత్నం చేస్తున్నారు. తీసుకున్న డబ్బులకు ఓటర్లు ఏ పాటి న్యాయం చేశారో ఈనెల 13న తెలియనుంది.

## ప్రైవేటు వైద్యశాలలు నిబంధనలకనుగుణంగా పనిచేయాలి

**- డిఎంహెచ్ఓ తుకారామ్ రాథోడ్**



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** ప్రైవేటు వైద్యశాలలు నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని జిల్లా వైద్యాధికారి తుకారామ్ రాథోడ్ అన్నారు. ఆదివారం ఆయన కొత్తగూడెం పట్టణంలోని పలు ప్రైవేటు ఆస్పత్రుల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాథోడ్ మాట్లాడుతూ ఆస్పత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్య సేవల జాబితాను స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. సేవల ధరల జాబితా ప్రజలకు కనిపించేలా ఉంచాలని, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూచించిన రేట్ల ప్రకారం మాత్రమే చార్జీలు వసూళ్లు చేయాలని, బయో మెడికల్ వ్యర్థాల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆస్పత్రుల నిర్వహకు అవసరమైన అన్ని పత్రాలు రిషెప్షన్ వద్ద ఉంచాలని సూచించారు. అదే విధంగా పలు ఆర్ఎంపి ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ల తనిఖీలు చేశారు. అధిక శక్తి యాంటీబయాటిక్స్ నిల్వలో ఉన్నట్లుగుర్తించిన ఆయన పద్దతి కాదన్నారు. అదే విధంగా ల్యాబ్ టెస్టుల కోసం ఆర్ఎంపిల రిఫరల్ స్లిప్పులు ఇస్తున్నట్లు తేలడమతే ఇవసరం మేరకు మాత్రమే టెస్టులకు పంపాలని సూచించారు. ట్యాబ్లెట్లు ఇవ్వాల్సిన రోగులకు కూడా ఇంజక్షన్లు గుర్తించిన ఆయన ఆర్ఎంపిలకు నోటీసులు జారీ చేశారు. ఆరు రోజుల్లో వివరణ సమర్పించాలని, లేదంటే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఓ డా. భద్రు, డిపిఎంఓ మోహన్ రావు పాల్గొన్నారు.

# మేయర్ పీఠం సిపిఐదే..





(మొదటిపేజీ తరువాయి)
26,50,54 డివిజన్లలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూనంనేనితో పాటు అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి అడుగడుగునా ఘన స్వాగతం పలికాలు. అభ్యర్థుల విజయాన్ని కాంక్షి స్తూ కూనంనేని మాట్లాడుతూ తనను రెండు సార్లు ఎంఎల్ఏగా ఆశీర్వదించారని, పెద్ద ఎత్తున అభివృద్ధి నిధులను తెచ్చి ఈ ప్రాంతాభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. ప్రతీ గడపకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని చెప్పారు. కమ్యూనిస్టులతో సమగ్రాభివృద్ధి సాధ్యమని, సిపిఐ అభ్యర్థుల గెలుపు ద్వారా కార్పోరేషన్‌పై ఎర్రజెండా ఎగురవేద్దామన్నా రు. నిత్యం ప్రజలతో ఉండే వారికే ప్రజా సమస్యల పై పట్టు ఉంటుంద ని, వాటి పరిష్కారానికి పోరాటాలు చేస్తారని, ఓట్లు అడిగేందుకు ఎన్నికల సమయంలో కొందరు వస్తుంటారని, వారు మాయమాటలు చెప్పి ప్రలోబాలకు గురిచేసేందుకు ప్రయత్నిస్తారని, అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్ల కోసం వచ్చే వారు ఎన్నికలు పూర్తయిన తర్వాత మళ్లీ కనిపించరని, సమస్యల కోసం విన్నవించుకుందామన్నా కనీసం ముఖం కూడా చూపించరన్నారు. పదువులున్నా లేకున్నా ప్రజలతో నిత్యం ఉండేది ఎర్రజెండానే అని, ఆ ఎర్రజెండాను కార్పోరేషన్‌పై ఎగురవేయడం ద్వారా ప్రజలకు సుపరిపాలన అందుతుందన్నారు. ఎవరు ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజల నుండి ఎర్రజెండాను ఎవ్వరూ దూరం చేయలేరని తెలిపారు. కార్పోరేషన్ కావడం ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, ఉద్యోగులకు జీతాలు పెరుగుతాయని, పరిశ్రమలు రావడంతో ఆర్థిక శక్తి మెరుగు పడుతుందని, ఇది ఈ ప్రాంతానికి వరమని చెప్పారు. ఈ ఎన్నికలు అహంకారానికి ఆత్మ గౌరవానికి మధ్య జరగుతున్నాయని, ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కార్పోరేషన్ పై ఎగిరేది ఎర్రజెండానే అన్నారు. ఈ కార్యక్రమాల్లో అభ్యర్థులు దాసరి శ్రీనివాస్, ఎర్ర లింగేశ్వర్, పల్లపోతు భాగ్యలక్ష్మీ, సిపిఐ నాయకులు కందుల భాస్కర్, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, గెద్దాడు నగేష్, నెరేళ్ల రమేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## రామకోటయ్య ఆశయ సాధనకు కృషి



**ప్రజాపక్షం/బోనకల్ :** పల్లా రామకోటయ్య ఆశయ సాధనకు కృషి చేస్తామని ఆయన జ్ఞాపకార్థం విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహించనున్నామని పల్లె ప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం గ్రామంలో పల్లా రామకోటయ్య సంస్మరణ సభ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లా కొండలరావు మాట్లాడుతూ మత సంప్రదాయం ప్రకారం కాకుండా సంస్మరణ సభ నిర్వహించి ఆయన ఆశయాన్ని ముందుకు తీసుకుపోనున్నామన్నారు. రామకోటయ్య జీవిత కాలంలో ఎన్నో మంచి పనులు చేశారని తనకు తెలిసిన విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు కృషి చేసేవారన్నారు. మొక్కల పెంపకం దగ్గర నుంచి రామకోటయ్య నిర్వహించిన ప్రతి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన తెలిపారు. రామకోటయ్య పర్యావరణ ప్రేమికుడని 93 ఏళ్ల వయస్సులోనూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నం చేశారంటే ఆయన పట్టుదల ఏమిటో అవగతమవుతుందన్నారు. ఈ సభకు అప్పారావు అధ్యక్షత వహించగా సిపిఎం నాయకులు పోతినేని సుదర్శన్, నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, మడుపల్లి గోపాలరావు, జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, వెంకటేశ్వర్లు, వివిధ వర్గాల ప్రముఖులు కోటయ్య, కోటేశ్వరరావు, రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమ్మెను విజయవంతం చేయండి



ప్రజాపక్షం/కల్లూరుః అఖిలభారత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు పిలుపునిచ్చారు. ఆదివారం చంద్రు పట్ల లో సమ్మె గోడ ప్రతులను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడు లుగా మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిల భారత కార్మిక సంఘాలన్నీ కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని అన్నారు. దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న నిరుద్యోగాన్ని అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణం అన్నారు. దేశంలో కార్పొరేట్ పెట్టుబడుదారులు దోపిడి అధికమైందని అన్నారు. యావత్ కార్మిక వర్గం ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు పలు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు ఈ సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ మండల నాయకులు రాజశేఖర్, మల్లేష్ , స్కీమ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కృష్ణవేణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అయోధ్య మెమోరియల్ షటిల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్



ప్రజాపక్షం/మణుగూరుః స్వర్గీయ అయోధ్య స్మరణార్థంగా నిర్వహిస్తున్నఅయోధ్య మెమోరియల్ షటిల్ టోర్నమెంట్ ఆదివారం సాయంత్రం 6:30 గంటలకు గ్రాండ్ ఫైనల్ మ్యాచ్ గా జరగనుంది .ఈ ఫైనల్ మ్యాచ్‌ను సర్పంచ్ కలం కల్పన ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడుతుంది. కాబట్టి క్రీడాకారులు, క్రీడా అభిమానులు, యువత గ్రామ పంచాయతీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను ప్రోత్సహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుచున్నాము. క్రీడా స్ఫూర్తిని పెంపొందిద్దాం మన గ్రామ ఐక్యతను చాటుదాం అయోధ్య స్మృతిని గౌరవిద్దాం.

## సిపిఐ పదో డివిజన్ అభ్యర్థి మహమ్మద్ అబ్దుల్ సల్మాన్‌ను గెలిపించండి



ప్రజాపక్షం/మణుగూరుః కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ బలపరుస్తున్న సిపిఐ పదవ డివిజన్ అభ్యర్థి మహమ్మద్ అబ్దుల్ సల్మాన్ గెలిపించాలని కోరుతూ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మ ణ్ కుమారీ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి జిల్లా సమితి సభ్యులు దుర్గల సుధాకర్, మహిళా సమైక్య జిల్లా సహాయ కార్యదర్శి మామిడాల ధనలక్ష్మి, మధ్యాహ్న భోజన వర్కర్ సీనియర్ రాష్ట్ర కార్యదర్శి విజయ లక్ష్మీ ,సిపిఐ నాయకులు అజీజ్, బషీర్ చింటూ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఇల్లు తిరుగుతూ బొట్టుపెడుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

## హత్య కేసులో నిందితుని అరెస్ట్



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురం చవిటిగూడెంలో భాతిక విజయ్‌ని మంచం కర్రతో కొట్టి హత్య చేసిన కేసులో అతని సోదరుడు బాతిక అరుణ్‌ను అశ్వాపురం పోలీసులు ఆదివారం అరెస్టు చేయడం జరిగింది. ఈసందర్భంగా సీఐ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నిందితుని తల్లి బాధిత సత్యవతిని మృతుడు విజయ్ మద్యపానం సేవించి వచ్చి విపరీతంగా కొట్టడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగి అక్కడే ఉన్న మంచం కర్రతో కొట్టగా తీవ్ర గాయాలపాలై మణుగూరు ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ మరణించినాడని అట్టి కేసులో నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఈ రాజేష్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివామి దగ్ధం



ప్రజాపక్షం/అశ్వాపురం: అశ్వాపురంలోని కాలువ బజార్‌కి చెందిన నాగనబోయిన శ్రీను గడ్డివాము ఆదివారం ఉదయం ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో స్థానికులు యువకులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అయినప్పటికీ మంటలు అదుపులోకి రాకపోవడంతో మణుగూరు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించగానే వెంటనే స్పందించి సకాలంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. గడ్డివాము దగ్ధం కావడంతో రైతు శ్రీనుకు సుమారు రూ 20వేల ఆస్తి నష్టం జరిగినట్టు స్థానికులు తెలిపారు.

# గెలుపు దిశగా సిపిఐ అభ్యర్థులు

- 29లో సిపిఐ అభ్యర్థివైపు మొగ్గు చూపుతున్న ఓటర్లు
- సిపిఐకి పెట్టని కోటగా 31వ డివిజన్
- 23లో వికసిస్తున్న యువ మందారం
- ప్రజలు ఆశీస్సులతో ముమ్మరంగా సాగుతున్న ప్రచారం





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : సిపిఐకి పెట్టని కోటగా ఉన్న ఏదులాపురంలోని 29,31,23 డివిజన్లో అభ్యర్థులు విజయం దిశగా పయనిస్తున్నారు. ఎర్రజెండాల రెపరెపల నడుమ వందలాదిమంది సిపిఐ శ్రేణులతో ప్రచారం జోరుగా సాగుతోంది. కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి విశేష స్పందనతో పాటు, ఆదరణను పోందుతున్నారు. సిపిఐ పార్టీ బలంతో పాటు జిల్లా కార్యదర్శి దండి సురేష్ నిబద్ధత అడ్వాటేంజ్‌గా మారింది. ఏ ఇంటిని కదిలించిన సిపిఐ ద్వారా కలిగిన అభివృద్ధికి తప్పకుండా పట్టం కడతామంటూ గంటాపదంగా పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ వ్యవస్థ నుంచి ఎగిరిన ఎర్రజెండా రెపరెపలలోని విజయాలను. ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికలలోను డివిజన్లలో ఆదిక్యతను చూపించే దిశగా ఊవ్విళ్లురుతున్నారు.

### పెట్టని కోటగా31వ డివిజన్...

ఏదులాపురం పాత ఊరిలోని 31వ డివిజన్, సిపిఐ పార్టీకి పెట్టని కోటగానే పంచాయతీ వ్యవస్థ నుంచి ఉంటూనే వస్తుంది. ఈ క్రమంలో సిపిఐ ఎర్ర జెండా ఎగరడంలోనూ క్రియాశీలకంగా ఉంది. ఏదులాపురం మున్సిపాలిటీ నేపథ్యంలో 31వ డివిజన్‌గా అవతరించి ఎన్నికల రణక్షేత్రంలో నిలబడింది. ఇక్కడి నుంచి సిపిఐ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిడకంటి ధనలక్ష్మి , సాంప్రదాయ సిపిఐ కుటుంబ వ్యక్తి కావడంతో పాటు భర్త మిడకంటి పెద్ద వెంకట్‌రెడ్డి పేరు, ప్రఖ్యాతలు కలిసి వస్తున్నాయి. ఇందులో ప్రధానంగా సిపిఐ పార్టీ బలంతో గెలుపు నల్లేరుపై నడకలా శాసిస్తుందని అక్కడి ప్రజలు పేర్కొంటున్నారు. ఇలా మిడకంటి అరుణశ్రీ విజయం దిశగా స్పష్టంగా ప్రచారం సాగుతున్నట్లు తెలుస్తుంది.



### 29లో సిపిఐ అభ్యర్థివైపే...

వరంగల్‌క్రాస్‌రోడ్‌లో సిపిఐ పార్టీకి పెట్టని కోటగా ఉన్న 29వ డివిజన్ సిపిఐ అభ్యర్థివైపే మొగ్గు చూపుతున్నట్లు పరిస్థితి మారిపోయింది. ఇక్కడ ఉన్న సిపిఐ సాంప్రదాయ ఓటర్లు, ఆ అభ్యర్థికే పట్టం కట్టేందుకు నిర్ణయించుకున్నట్లు గ్రౌండ్ రియాల్టీ కనిపిస్తోంది. ఇక్కడ నుంచి సిపిఐ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మిడకంటి ధనలక్ష్మి సిపిఐ పార్టీ కుటుంబం కావడంతో బలం చేకూరుతుంది. అలాగే భర్త మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డికి ప్రజల్లో ఉన్న మంచి పేరు, సిపిఐలో బలమైన నాయకుడు కావడం, వందలాదిగా వెంట నడుస్తున్నారు. ప్రచారంలో ఏ ఇంటికి వెళ్లిన ప్రతి ఒక్కరూ సిపిఐ అభ్యర్థికే తమ ఓటేస్తామంటూ స్పష్టం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విజయ అవకాశాలు మెండుగు కనిపిస్తున్నాయి.

### నాన్న చెక్కిన నాయకురాలిగా...

ఏదులాపురం మాజీ ఏకగ్రీవ సర్పంచ్, చెరుకుపల్లి భాస్కర్ కుమార్తె నాన్న చెక్కిన నాయకురాలిగా, ఉన్నత విద్యావంతురాలిగా బరిలోకి దిగింది. అలాగే సౌమ్యురాలిగా అందరిని కలుపుకుపోయే మనస తత్వం పాజిటీవ్‌గా మారింది. సర్పంచ్‌గా తన తండ్రి అభివృద్ధిలో కీలకంగా పనిచేసిన తీరు ఇప్పటికీ ఇక్కడ ప్రజల్లో సుస్థిరంగానే ఉంది. ఆ నేపథ్యంలో 23వ వార్డు అభ్యర్థిగా బరిలో నిలిచిన చెరుకుపల్లి పవిత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది. ఏ ఇంటికెళ్లి ఓటు అభ్యర్థించిన సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ నిబద్ధత, సర్పంచ్‌గా తన తండ్రి అందించిన సేవలను ప్రజలు గుర్తు చేస్తున్నారు. తమ ఇంటి బిడ్డగా ఆదరిస్తూ తప్పకుండా మా ఆశీర్వాదం ఉంటుందనే భరోసాని ఇస్తున్నారు. ఈ డివిజన్‌కు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ ఇన్చార్జిగా వ్యవహరిస్తుండటం కూడా అడ్వాటేజ్‌గా మారింది. తనకున్న సంబంధాలు అభ్యర్థిని విజయంది దిశగా పయనించేలా తోడ్పడుతున్నాయి.

## పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి దోహదం

**-కలెక్టర్ జితేష్ వి పాటిల్**



ప్రజాపక్షం/ములకలపల్లి: ములకలపల్లి మండలంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విస్తృతంగా ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా మండలంలోని సహజ వనరులు, చారిత్రక సంపదను పర్యాటక కేంద్రాలు తీర్చిదిద్దేందుకు గల అవకాశాలను ఆయన పరిశీలించారు. మూకమామిడి ప్రాజెక్ట్ సందర్శన కలెక్టర్ మొదట మూకమామిడి ప్రాజెక్ట్‌ను సందర్శించారు. ఈ ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పర్యాటక హంగులను అద్ది, పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఈ ప్రాంతంలో వన మూలికల పెంపకం కోసం ఉన్న సాధ్యసాధ్యాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. నల్లముడి అడవుల్లో ఆదిమానవుల ఆనవాళ్లు అనంతరం నల్లముడి అటవీ ప్రాంతంలోని వెదురు వనాలను కలెక్టర్ సందర్శించారు. అక్కడ ప్రాచీన కాలంలో ఆదిమానవులు నివసించిన గుహలను, వారు గీసిన రాతి చిత్రాలను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. అటవీ ప్రాంతంలో దాడి ఉన్న ఈ అపరూప చారిత్రక సంపదను వెలుగులోకి తెచ్చి, పర్యాటక కేంద్రంగా మార్చడం ద్వారా ప్రాంతీయ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రముఖ ప్రభుత్వ వైద్యులు సోమరాజు దొర, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/అశ్వాపురం: సామాజికంగా చైతన్యవంతులైన యాదవ యువత అన్ని రంగాలలో విజయాలు సాధించాలని అశ్వాపురం ఇంచార్జ్ యండిఒ ముత్యాలరావు ఆకాంక్షించారు. ఆదివారం మల్లెలమడుగు రైతు వేదిక ప్రాంగణంలో జరిగిన మల్లెలమడుగు, మొండికుంట, రామచంద్రపురం గ్రామాలలోని యాదవ యువత క్యాలెండర్ ఆవిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా వచ్చి మాట్లాడారు. క్యాలెండర్ ఎంతో అందంగా, సమగ్ర వివరాలతో ఉందని అన్నారు. విశిష్ట అతిథులుగా హాజరైన సారపాక సీనియర్ ఉపాధ్యాయులు మల్లెల సత్యనారాయణ, కమలాపురం ప్రధానోపాధ్యాయులు బొల్లం ఐలయ్య, భద్రాచలం రిటైర్డ్ ఏటిడబ్ల్యూఓ తుప్పతూరి వీరసోములు, సర్గం బాలనర్సయ్య, తూము పెద్ద రాఘవులు ఉపన్యాసిస్తూ సమాజంలో బాగా వెనుక బడ్డ యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటూ ప్రధానంగా విద్యపై దృష్టి పెట్టాలని, ఆర్థిక వనరులను సమీకరించుకొని అభివృద్ధి చెందాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన జర్నలిస్ట్ వెలమ రాజేందర్ మాట్లాడుతూ యాదవ సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రతి యాదవులు ఒకరికి ఒకరు సహకరించుకుంటూ, అప్పటికే అభివృద్ధి చెందిన యాదవులు అభివృద్ధి చెందాల్సిన యాదవులకు చేయూత అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో యాదవులు దేవరపు శ్రీనివాస్, తూము చిన్న వీరరాఘవులు, కోడిపెద్ద వెంకన్న, బద్ది సందీప్, వేల్పుల నారాయణ, పసుల విజయ్, చిట్యాల సత్యం, బుద్ది సాయిలు, బాతుక ఐలయ్య, తూము వెంకన్న, దారపు శ్రీనివాస్, మంగి విజయ్, తదితర యాదవులు పాల్గొన్నారు.

# ఇరు పార్టీలకు చైర్మన్ కుర్చీ అంత ఈజీ కాదు..?

- -అభ్యర్థుల ఎంపికే కొన్ని చోట్ల కొంప ముంచిందా...?
- -వార్డులు మారటమే వారికి శాపంగా మారిందా..?
- -సానుభూతే వారికి వరమా...?
- -1 నుండి 23 వార్డులపై విశ్లేషణ



ప్రజాపక్షం/సత్తుపల్లిః ఈనెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో గెలుపు ఇరు పార్టీలను ఊరిస్తుంది. చైర్మన్ కుర్చీ దక్కించుకోవడం ఇరు పార్టీలకు అంత ఈజీ కాదనేది రాజకీయ విశ్లేషకుల మాట. ఇందుకు ప్రధాన కారణం అభ్యర్థుల ఎంపికైనని, సర్వేల ఆధారంగా అభ్యర్థులను నిలిపినా, కొన్నిచోట్ల పోటీ ఏకపక్షం కాకుండా తీవ్రతరం కావడం పెద్దలకు తలనొప్పిగా మారిందని, అంతేకాకుండా కొన్నిచోట్ల అధికార, ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు వార్డులు మారటం కూడా కొంత ఇబ్బందులకు గురి చేసేలా కనిపిస్తుందని రాజకీయ పండితులు చెప్తున్న మాట మాత్రమే కాకుండా మార్పుతో ఇరు పార్టీలు కొన్ని సీట్లను కోల్పోయేలా చేస్తుందంటున్నారు అయా వార్డుల్లోని ప్రజలు. మరికొన్ని వార్డులలో గ్రూపు రాజకీయాలు సైతం అధికార పార్టీని తీవ్ర ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకుడు దయానంద్, టీజీఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబులు అభ్యర్థుల గెలుపు కోసం కాలుకు బలపం కట్టుకొని తిరిగినా పలు వార్డుల్లో పోటీ నువ్వా, నేనా అన్నట్లు సాగుతుండటం విశేషం. ఈ నేపథ్యంలో వార్డుల వారీగా అభ్యర్డుల బలా,బలాలు. నేటి నుంచే సాగే నోట్ల పంపకాలతో మార్పు జరిగే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటి వరకు ఏ వార్డు అభ్యర్థి ముందజలో ఉన్నారో తెలుసుకోవాలంటే ఒకటో వాటి నుండి కాంగ్రెస్ అభ్యర్థి మట్టా ప్రసాద్ సమీప బీఆర్ఎస్ అభ్యర్థిపై జండా ఎగురవేయటం ఖాయంగా కనిపిస్తుంది. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నాయుడు రాధికాపై టిఆర్ఎస్ అభ్యర్థి వీరపనేని రాధిక బాబి పై చేయి సాధిస్తున్నట్లు వినికిడి. 3వ వార్డులో కాంగ్రెస్ , టీఆర్ఎస్ అభ్యర్థులు కూసంపూడి మాధురి, బొంతు సుమలతలు నువ్వా, నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. వీరి గెలుపును నోటు నిర్ణయించే అవకాశం పుష్కలంగా కనిపిస్తుంది. 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గ్రాండ్ మౌలాలి, బిఆర్ఎస్ అభ్యర్థి ఎస్.కే కరీ ముల్లా (బాబు)ల మధ్య పోటీలో బాబు ఒకడుగు ముందున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ కూడా నోటే అభ్యర్థుల గెలుపును నిర్ణయించనుంది. ఐదో వార్డ్ నుండి పోటీపడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి హకీం పాషా పై, టిఆర్ఎస్ అభ్యర్థి కోనేటి అనురాధ స్పష్టమైన దూకుడు చూపుతున్నారు. ఆరవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని తోట సుజల రాణి తన ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థిని చిన్నంశెట్టి రాజ్యలక్ష్మి పై, పై చేయి సాధించేలా కనిపిస్తున్నారు. ఏడవ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని నసీమాషరీఫ్, టిఆర్ఎస్ అభ్యర్థిని రామిశెట్టి రాజేశ్వరిలతో పాటు బిజెపి అభ్యర్థి ఆచంట తులసి పోటీలో ఉండగా టిఆర్ఎస్ అభ్యర్థిని రాజేశ్వరి పేరు బలంగా వినిపిస్తుంది. 8వ వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి షేక్ చాంద్ పాషా కాంగ్రెస్ అభ్యర్థి శరత్ చంద్ర కంటే ముందున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా 9వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి జగన్నాథం శ్రీను పై బిఆర్ఎస్ అభ్యర్థి పూజల రవి వేగం పెంచి ముందు వరసలో నిలుచున్నాడు. పదో వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని దేవజ్యోతి, బిఆర్ఎస్ అభ్యర్థి ఏర్పుల ఆనందరావు పై విజయం సాధించే దిశగా దూసుకుపోతుంది. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి నాగుల్ మీరా టిఆర్ఎస్ అభ్యర్థి మీర్జా కంటే ఎక్కువ ఓట్లు సాధించేలా కనిపిస్తున్నారు. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని సింగపాముల నాగలక్ష్మి తన ప్రత్యర్థి టిఆర్ఎస్ అభ్యర్థిని జొన్నలగడ్డ లతా కంటే ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా తెలుస్తుంది. 13వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని ఉప్పు నాగమణి బిఆర్ఎస్ అభ్యర్థి పెద్దమంగలు పోటీ పడుతుండగా కాంగ్రెస్ అభ్యర్థిని నాగమణికి ఎక్కువ ఓట్లు పోలవుతాయని తెలుస్తుంది. 14వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థి పింగుల శామ్యూల్, టిఆర్ఎస్ నుండి మాజీ చైర్మన్ కూసంపూడి మహేష్ లు పోటీ పడుతుండగా ఇక్కడ విజయ అవకాశాలు మహేష్ కు మెండుగా కనిపిస్తున్నాయి. 15వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా దూదిపాల రాంబాబు బరిలో నిలవగా, టిఆర్ఎస్ నుండి అక్షింతల వెంకట్రామయ్య (చంటి) పై చేయి సాధించేలా కనిపిస్తున్నారు. 16వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నుండి అద్దంకి అనిల్ పోటీ పడుతుండగా శ్రీనివాసరావు వైపు వార్డు ప్రజలు మొగ్గు చూపేలా కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. 17వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా చవ్వా స్వరూపారాణి, టిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్తూరు తులసి ఉమామహేశ్వరరావు పోటీలో ఉండగా వార్డు ప్రజలు మాత్రం కొత్తూరు తులసికి పట్టం కట్టేలా కనిపిస్తున్నట్లు సమాచారం. 18 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పరసా మానస టిఆర్ఎస్ అభ్యర్థిగా లక్ష్మీ కుమారి బరిలో ఉండగా పరసా మానస ప్రజల మనస్సు గెలుచుకుని విజయం సాధించేలా కనిపిస్తుంది. 19 వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కె విజయ కుమారి, బిఆర్ఎస్ బలపరిచిన సిపిఎం అభ్యర్థిని పాకలపాటి లక్ష్మీ లు పోటీలో ఉండగా సిపిఎం బలపర్చిన పాకలపాటి లక్ష్మి ముందంజలో ఉన్నారు. 20వ వార్డ్ నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కమల్ పాషా బరిలో ఉండగా, టిఆర్ఎస్ నుండి బెల్లంకొండ రాము పోటీలో ఉన్నారు వీరిద్దరిలో బెల్లంకొండ రాము ముందంజలో ఉన్నట్లు తెలుస్తుంది. గత ఎన్నికల్లో ఓటమి ఇతనికి సానుభూతిని తెచ్చిపెడుతుందని సమాచారం. 21వ వార్డు నుండి మందపాటి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవగా, టిఆర్ఎస్ నుండి మల్లూరి అంకమరాజు పోటీలో ఉన్నారు వీరిరువురిలో అంకమరాజు ప్రజల మనసు గెలుచుకున్నట్లు తెలుస్తుంది. అదేవిధంగా 22వ వార్డు నుండి కమల్ పాషా సతీమణి, మాజీ కౌన్సిలర్ రహీనా బేగం కమల్ పాషా కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవగా టిఆర్ఎస్ నుండి మాటూరి భవాని పోటీలో నిలవగా రహీన బేగం కమల్ పాషా విజయవకాశాలను మెరుగుపరుచుకున్నారు . 23వ వార్డు నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా విరివాడ అపర్ణ బరిలో నిలవగా టిఆర్ఎస్ అభ్యర్థిగా షాహీరా బేగం పోటీలో ఉన్నారు. వీరిద్దరిలో విరివాడ అపర్ణ గెలుపు దిశగా పయనిస్తున్నారు. ఓవరాల్ గా చూసుకుంటే కుర్చీ ఎవరికి కూడా అంత ఆషామాషీగా దక్కేలా కనిపించడం లేదు. ఇక్కడ గెలుపోటములను డబ్బు ప్రభావితం చేసేలా కనిపిస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపు వెనుక ఎమ్మెల్యే రాగమయి, రాష్ట్ర నాయకుడు దయానంద్ ల కృషి తీవ్రంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కాంగ్రెస్ అభ్యర్థులు గెలుస్తున్న చోట ఎమ్మెల్యే రాగమయి, టిజిఐడిసీ చైర్మన్ మువ్వా, రాష్ట్ర నాయకుడు దయానంద్ ల చరిష్మా మాత్రమే కనిపిస్తున్నట్లు తెలుస్తుంది. అభ్యర్థితో పనిలేకుండా మట్ట మువ్వాల పై ఉన్న నమ్మకమే వారి గెలుపుకు ప్రధాన సూత్రం గా మారుతుంది. అంతే కాకుండా డబ్బు పంపకాలలో ఎవరైతే ఎక్కువగా ఓటర్లను సంతోష పెడతారో వారికి గెలిచే అవకాశాలు పెరగడంతో పాటు గెలుపోటములు సైతం అటు ఇటుగా ఉండే అవకాశాలు ఉన్నాయి. నేటితో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో ఇప్పటినుండి జరుగనున్న తెరవెనక రాజకీయాలు కూడా అభ్యర్థుల గెలుపోటములలో తేడాను చూపించవచ్చు.

## సింగరేణి గ్రామంలో సీసీ రోడ్లతో అభివృద్ధి పండుగ

**-ఎంఎల్ఏ రాందాస్ నాయక్ చొరవతో పనులు వేగం**





ప్రజాపక్షం/కారేపల్లి: స్థానిక ఎంఎల్ఏ మాళోత్ రాందాస్ నాయక్ ప్రత్యేక చొరవతో సింగరేణి గ్రామంలో గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ 2 కోట్ల 60లక్షల వ్యయంతో గ్రామంలోని ప్రతి గల్లిని సీసీ రోడ్లతో అభివృద్ధి చేస్తున్నారు. గతంలో ధుమ్ము, గుంటలుతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఇప్పుడు సౌకర్యవంతమైన రాకపోకలు అందుబాటులోకి వచ్చాయి. అదే విధంగా గ్రామంలోని ఆలయాలు, పాఠశాలలకు, వివిధ ప్రాంగణాలకు వెళ్లే ముఖ్యమైన మార్గాల్లో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్థానిక సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ)ప్రత్యేక చొరవతో కాంట్రాక్టర్ల సహకారంతో రోడ్డు పనులు చేపట్టారు. విద్యార్థులు, భక్తులు, గ్రామస్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేలా ఈ రహదారులు ఉపయోగకరంగా మారుతున్నాయి. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎంఎల్ఏ రాందాస్ నాయక్‌కు, సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ)పనులను నాణ్యతతో పూర్తి చేస్తున్న కాంట్రాక్టర్లకు గ్రామస్తులు అభినందనలు తెలిపారు. ఈ పనుల వల్ల సింగరేణి గ్రామం అభివృద్ధి దిశగా మరో ముందడుగు వేసిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలి




ప్రజాపక్షం/కూసుమంచి : మోడీ సర్కార్ కార్మిక వ్యతిరేక, రైతు కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆదివారం కూసుమంచి మండల కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్)ఆధ్వర్యంలో మోడీ, ట్రంపుల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ కార్పోరేట్ వ్యాపారులకు వత్తాసు పలుకుతూ లాభాలు చేకురుస్తున్నారని దుయ్యబట్టారు. బ్రిటీష్ పాలనలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను, మేడే స్ఫూర్తితో సాధించుకున్న 8గంటల పనిదినాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గానికి ద్రోహం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకం చట్టాన్నికి తిలోదకాలు ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకోవచ్చారన్నారు. బిజెపి మోడీ ప్రజావ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈనెల 12న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, కార్మికులకు, మేధావులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎంఎస్ ఖమ్మం జిల్లా నాయకులు కలకొండ సురేష్, కూసుమంచి మండల అధ్యక్ష, కార్యదర్శులు మాతంటి రామస్వామి, చేరుకుపల్లి వీరయ్య, నాయకులు చాపల రామయ్య, పోకల వెంకన్న, నిమ్మల వెంకన్న, చాపల క్రిష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి ఒలంపియాడ్‌కి ఎంపికైన బ్రిలియంట్ విద్యార్థులు



ప్రజాపక్షం/బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్థాయిలో నిర్వహించిన శ్రీ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి ఒలంపియాడ్ ఎగ్జామ్‌కి స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు దాదాపు 50 మంది విద్యార్థులు దిగ్విజయంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకుని, స్టేట్ లెవెల్‌లో కూడా సెలక్ట్ అవుతామని నమ్మకంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేట్ విద్యార్థులకు ధీటుగా గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులైన మా పిల్లలను ఎంతో శ్రమకోర్చి హైదరాబాద్ వంటి మహానగరంకు తీసుకువెళ్లి వారిని నేటి పోటీ ప్రపంచానికి ధీటుగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బిఎన్ఆర్ వెన్నుతట్టి ప్రోత్సహించి ఇలాంటి పోటీ పరీక్షలలో మా పిల్లలు కూడా ముందుండేలా సహకరిస్తున్నందుకు బిఎన్ఆర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ముమ్మందు జరగబోయే పోటీ పరీక్షలు ఓఎంఆర్ బేస్ట పరీక్షలు అయినందువలన మా పిల్లలకు అవగాహన కల్పించేలా ఈ పరీక్షలు వుంటాయని కొనియాడారు. ఈ పరీక్షలకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా మెంటర్స్‌గా వెళ్లినందుకు ఎంతో సంతోషముగా ఉందన్నారు.

## బోర్ వేయించిన పర్సా కుటుంబం



ప్రజాపక్షం/కారేపల్లి: పేరుపల్లి గ్రామంలో శ్రీ గురువమ్మ తల్లి జాతర సందర్భంగా జలబిందెల కార్యక్రమానికి గ్రామంలోని ముదిరాజు యువకులు నీళ్లు తీసుకెళ్లే బావి కాలక్రమేనా పూడిపోయింది. దీన్ని దృష్టిలో పెట్టుకుని అమ్మవారి జాతరకు జలబిందెల, బలి అన్నం వండటానికి పర్సా వారి కుటుంబ సభ్యులు వారి అమ్మనాన్న సూర్య ప్రకాష్, ఛాయాదేవి జ్ఞాపకార్థం ఆదివారం బోరు వేయించారు. ఈసందర్భంగా గ్రామస్తులు గుడి కమిటీ సభ్యులు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సా కుటుంబ సభ్యులు రాధకృష్ణ, హేమచందర్‌రావు, ప్రకాష్ దత్తు(సాయి), శేషగిరిరావు, రాఘవేంద్రరావు, కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు, బానోత్ వీరభద్రం, సముద్రాల వీరన్న, గ్రామస్తులు, పెద్దలు పులకాని సత్తిరెడ్డి, మద్యనపు శ్రీను, భోగిని రంగయ్య, రాయల సురేష్, తానం శ్రీనివాస్‌రెడ్డి, అప్పారావు, అజ్మీరా తవూరియా, ముక్క సీతారాములు, బుగ్గ సంపత్ పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు మంచికంటి

ప్రజాపక్షం/ ఖమ్మం : విశిష్ట సేవలతో తుదిశ్వాస వరకు పనిచేసిన మంచికంటి రాంకిషన్‌రావు యావత్ ప్రజలకు ఆదర్శప్రాయుడని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. నిబద్ధత, ధైర్యం, నిజాయితీకి మంచికంటి నిలువుటద్దమన్నారు. సిపిఎం నాయకునిగా, శాసనసభ్యునిగా, పేదల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన కృషి చేశారని ఆయన తెలిపారు. మంచికంటి రాంకిషన్‌రావు 31వ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నున్నా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో దళ నాయకునిగా భూమి భుక్తి విముక్తి కోసం పోరాడారన్నారు. 600 ఎకరాల భూమిని పేదలకు పంచిన మహోన్నతుడు రాంకిషన్‌రావు అని ఆయన



ఆశయ సాధనకు కృషి చేయాలని నాగేశ్వరరావు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బండారు రమేష్, సుబ్బారావు, నర్సయ్య, శ్రీనివాస్, వీరబాబు, డా॥ బారవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నా ఎజెండా..ఆచరణ నా కర్తవ్యం

**-12వ వార్డు ప్రచారంలో కారు స్పీడు**
**-మాదినేని సునీతకు మద్దతు తెలుపుతున్న ప్రజలు**







ప్రజాపక్షం/వైరా: వైరా మున్సిపాలిటీ 12వ వార్డులో ప్రచారంలో దూసుకుపోతున్న మాదినేని సునీత. ప్రతి సమస్యకు ఒక ప్రత్యేక ఆలోచన, ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత తెలుపుతున్నారు. అభివృద్ధి నా ఎజెండా ఆచరణ నా కర్తవ్యం అందించి గెలిపించండి, అభివృద్ధి చేసి చూపిస్తానని సిపిఎం, సిపిఐ బలపరిచిన టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మాదినేని సునీత అన్నారు. వైరా మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచారంలో కారు జోరు కొనసాగుతుంది. ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. ప్రతి ఇంటికి ప్రచారానికి వెళ్లిన మాదినేని సునీత తనదైన రీతిలో ఓటర్లు ఆకట్టుకుంటున్నారు. నేరుగా తానే ప్రతి సమస్యను పరిష్కరిస్తాను, మీ కోసం పోరాటం చేస్తానంటూ ప్రజలకు హామీ ఇస్తున్నారు. గతంలో వార్డు కౌన్సిలర్‌గా ప్రశంసలు అందుకున్న మాదినేని సునీత 12వ వార్డు కౌన్సిలర్‌గా గెలిస్తే వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని స్వచ్ఛందంగా ప్రజలే ముందుకొచ్చి మద్దతు తెలుపుతున్నారు. సునీత ప్రచార పర్వంలో మేమున్నాం నీకు అంటూ భరోసా ఇస్తున్నారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ ప్రతి సమస్య కోసం ఓ ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ప్రతిరోజు ఉదయం వార్డులో పర్యటిస్తాను, సమస్యలను అక్కడే పరిష్కరించేందుకు కృషి చేస్తాను. 12వ వార్డులో కమ్యూనిటీ హాల్ నిర్మాణం, మోడల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి, వృద్ధుల పరిరక్షణ కోసం నిరంతరం ముందు ఉంటాను, విద్యా రంగ అభివృద్ధి కోసం పేద విద్యార్థుల ఎదుగుదలకు అండగా ఉంటాను. కష్టం వచ్చిన ప్రతి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటాము. అభివృద్ధిని ముందుకు తీసుకుపోయేందుకు అందరితో కలిసి చర్చిస్తాను. ఏ ఒక్క నిర్ణయం సొంత నిర్ణయం ఉండదు. ప్రజా సమస్యల మధ్యలోనే ప్రజలతోనే నిర్ణయాలు కలిసి ఉంటాయి. ఆలోచించండి, ఆదరించండి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి, మీ బిడ్డలా నిరంతరం మీ వార్డులో పర్యటించి ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే వరకు పోరాడతా, ముఖ్యంగా విద్యుత్ లైట్లు ఏర్పాటు, త్రాగునీటి సమస్య, డ్రైనేజీల శుభ్రత ఏర్పాటుతో పాటు మౌలిక వసతుల సాధనే నా ధ్యేయం. గతంలో కూడా నేను ప్రజాప్రతినిధిగా ఉన్న సమయంలో నా పాలన ఏ విధంగా ఉందో ఒక్కసారి తెలుసుకోండి. మరోసారి 12వ వార్డులో సేవలు అందించేందుకు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అని సునీత కోరారు.

# ఆర్ఎంపీడబ్ల్యూపి టిఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**-జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని, బోయినపల్లి**





ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం: ఖమ్మం నగరంలో ఈ నెల 14న మంచికంటి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం (ఆర్ఎంపీడబ్ల్యూపి టిఎస్) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మినేని కొండలరావు, బోయినపల్లి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్‌లో మహాసభలను జయప్రదం కోరుతూ సన్నాహక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు గత కొన్ని దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు లేని రోజుల్లో నుంచి నేటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు 365 రోజులు, 24 గంటలు అందుబాటులో ఉంటూ, ప్రాథమిక వైద్యాన్ని అందిస్తూ జీవనం కొనసాగిస్తామని అన్నారు. ప్రభుత్వం నుంచి చట్టబద్ధత కావాలని సుమారు 50 సంవత్సరాలుగా పోరాడుతుంటే 2009లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో శిక్షణ ఇవ్వడానికి పూనుకున్నదని తెలిపారు. కొంత మేరకు శిక్షణ కొనసాగిన ఆ తర్వాత దురదృష్టవశాత్తూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించిన తర్వాత శిక్షణ కార్యక్రమాలు నిలిపివేశారన్నారు. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు గ్రామీణ వైద్యులను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇస్తున్నాయని, కానీ హామీలు, హామీలుగానే మిగిలిపోతున్నాయన్నారు. ప్రస్తుతం తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మరల శిక్షణ తరగతులు కొనసాగించి, నిత్యం మాపై జరుగుతున్న దాడులను అరికట్టి, గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా బాసటగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతున్న గ్రామీణ వైద్యులపై పెటిటన తప్పుడు కేసులను ఉపసంహరించి, 428 జిఒను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహాసభలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని, విధివిధానాలు ఖరారు చేసుకోవడం కోసం మహాసభ నిర్వహించడం జరుగుతుందని, ఈ మహాసభకు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ, రెవెన్యూ శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, రాజ్యసభసభ్యులు వద్దిరాజు రవిచంద్ర, సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొని ప్రసంగించున్నారన్నారు. గ్రామీణ వైద్య మిత్రులంతా ఈ మహాసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుకు వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు జెడిమూర్తి, జిల్లా నాయకులు నలమోతు కోటేశ్వరరావు, మాధవరెడ్డి, షేక్ రహీం, అక్కినపల్లి నాగేశ్వరరావు, శ్రీహరి, ఎం రమేష్, కరీం, కాంతారావు, వెంకటేశ్వర్లు, మురహరి, ఎం కిషోర్, నాగులమీరా, వెంకటరమణ, పిబివి చారి, శ్రీరాములు, పి బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు న్యాయవాదుల మద్దతు



ప్రజాపక్షం/మధిర టౌన్ : మధిరలోని అమెరికా బిల్డింగ్ అగ్రికల్చర్ ఫాంరోడ్‌లో కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు వాసంశెట్టి కోటేశ్వరరావు అధ్యక్షతన ఆది వారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ము ఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ న్యాయవాదులకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కోర్టులో కావాల్సిన అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏజిపి పోస్టులను కూడా భర్తీచేస్తామని డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క హామీ ఇచ్చారన్నారు. కోర్టు భవనంలో అవసరమైన మౌలిక వసతులు, కనీస సౌకర్యాలు, ప్రజలకు అనుకూలంగా ఉండే వాతావరణం కల్పించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా న్యాయవాదులు కోరారు. మధిర సమగ్రాభివృద్ధి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి న్యాయవాదుల మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.పుల్లారావు, న్యాయవాదులు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, కట్టా పూర్ణచంద్రరావు, చెరుకూరి శేషగిరిరావు, శీలం చెన్నారెడ్డి, కావూరి రమేష్, సతీష్, మాధురి, సంధ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కూటమికి కళాకారుల మద్దతు



ప్రజాపక్షం/ మధిర టౌన్ : కళలు కళాకారులకు పుట్టినిల్లుగా ఉన్న మధిర ప్రాంతంలో రంగస్థలం భావితరాలకు అందించేందుకు ప్రత్యేకంగా ఆడిటోరియం ఏర్పాటు చేసేందుకు డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క స్పష్టమైన హామీ ఇవ్వడం పట్ల రంగస్థలం కళాకారుల సంస్థ జిల్లా అధ్యక్షులు పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు. కళాకారుల సంక్షేమంతో పాటు ప్రభుత్వం ద్వారా జానపద, పౌ రాణిక శాస్త్రీయ నాటక రంగాలను భావితరాలకు అందించేందుకు మధిర కేంద్రంగా దశాబ్దాల కాలంగా జరుగుతున్న కృషి ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం మరింత తోడ్పాటు సహకారం అందనున్నదని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో కళాకారుల పక్షాన సమిష్టి నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ కూటమి అభ్యర్థుల గెలుపుకు మద్దతు తెలుపుతున్నట్లు అన్నారు. వివిధ కళాపరిషత్ నిర్వాహకులు గడ్డం సుబ్బారావు, బాబ్జి, మునుగోటి వెంకటేశ్వర్లు, డాక్టర్ నిభానుపూడి సుబ్బరావు, సుమిత్ర తదితరులు మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

# ఒడిస్సా కూలీలకు దుస్తులు, స్టీల్ సామాన్లు పంపిణీ





ప్రజాపక్షం/ మధిర : మధిర మండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో శ్రీరామ్‌నగర్ కాలనీ సమీపాన గుడారం వేసుకుని నివసిస్తూ సుబాబుల్ నరుకుతున్న ఒడిస్సా గొత్తికోయలు కూలీలకు ప్రముఖ సంఘ సేవకులు లంకా కొండయ్య ఆధ్వర్యంలో దుస్తులు, స్టీల్ సమాన్లు ఆదివారం పంపిణీ చేయటం జరిగింది. లంకా కొండయ్య నిర్వహిస్తున్న హెల్పింగ్ హోమ్, మహాత్మాగాంధీ ఉచిత పాత బట్టల కేంద్రం ద్వారా తన వాలంటీర్ బృందంతో ఒడిస్సా కూలీలకు అందచేశారు. ఈ సందర్భంగా దతలు టైపు రమేష్, సత్యనారాయణ, తుములూరి సింధు తదితరులు లంకా కొండయ్య అభినందించారు.

# వద్లమానికి ఎస్వీ యూనివర్సిటీ డాక్టరేట్






ప్రజాపక్షం/ ఖమ్మం : ఖమ్మం నగర వాసి వద్లమాని మారుతి సుబ్రహ్మణ్యంకు ఉత్తరప్రదేశ్‌లోని ఎస్వీ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఉత్తరప్రదేశ్ గజ్రౌలలోని శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం 11వ స్నాతకోత్సవ సందర్భంగా వద్లమానికి ఈ పురస్కారాన్ని ప్రధానం చేశారు. యూనివర్సిటీ కులపతి సుధీర్‌గిరి, నాసా శాస్త్రవేత్త డివస్ చౌహాన్ చేతుల మీదుగా వద్లమాని ఈ డాక్టరేట్‌ను అందుకున్నారు. డిజైన్ అండ్ ఎనాలిసిస్ ఆఫ్ ఫాల్ట్ టాలరెన్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ విభాగంలో సుబ్రహ్మణ్యం పిహెచ్‌డి పూర్తి చేశారు. ఖమ్మం శ్రీకవిత కళాశాలలో ఎంటెక్ పూర్తి చేసిన ఆయన యూపిలోని శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీలో 2017 నుంచి 2025 వరకు పిహెచ్‌డి పూర్తి చేశారు. ప్రస్తుతం కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్నారు. వద్లమానికి డాక్టరేట్ రావటం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సురేష్‌కుమార్, వైస్ ఛైర్మన్ జయపాల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూపతిరావు, పాండురంగ, ప్రసాద్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పాల్వంచకు ఎన్నికలు తెచ్చిన ఘనత కూనంనేనిదే..





**ప్రజాపక్షం/పాల్వంచ :** ప్రజాస్వామ్యానికి స్థానిక సంస్థలు ఊపిరిలాంటివని, పాల్వంచ సమగ్రాభివృద్ధి సిపిఐతోనే సాధ్యమని ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పాల్వంచ డివిజన్ పరిధి 38వ, డివిజన్‌లో చెరుకూరి శేఖర్‌బాబు, 44 డివిజన్, వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, 31వ, డివిజన్ సునావత్ శ్యామల, 32 వ, డివిజన్, ధరావత్ మోతీలాల్, 33 వజ్జా రాజేశ్వరి, 9వ, డివిజన్ నుండి వాడె లక్ష్మి లు పోటీ చేస్తున్నారు. టీచర్స్ కాలని, ఒడ్డుగూడెం, శ్రీనగర్ కాలనీ, గాంధీనగర్, శేఖరం బంజెర, పిచ్చయ్య బంజెర, కేసిఆర్ నగర్, పేటచెరువు, పిల్లవాగు, కొత్తూరు తదితర కాలనీలలో సిపిఐ, తెలుగుదేశం పార్టీల ఉమ్మడి అభ్యర్థులు విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ గత ఎన్నికలలో పాల్వంచ వ్యాప్తంగా భారీ మెజారిటీతో నన్ను గెలిపించారని కావునా పాల్వంచను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్‌వన్‌గా నిలిపి ప్రజల రుణం తీర్చుకొంటానని అన్నారు. పాల్వంచలోని పలు కాలనీల ఏర్పాటు సిపిఐతోనే మొదలైనదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కొత్తగూడెం, సుజాతనగర్ పాల్వంచ పట్టణాలను కలిపి కొత్తగూడెం కార్పోరేషన్‌గా ఏర్పాటు చేసి ఎన్నికలు తీసుకొచ్చామని తెలిపారు. కార్పోరేషన్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు విడుదల కానున్నాయని, దీనితో నగర రూపురేఖలు మారిపోనున్నాయని చెప్పారు.

### స్థానిక సంస్థలు ప్రజాస్వామ్యానికి ఊపిరి
### - కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేయాలి




విద్యాసంస్థలు, పరిశ్రమలు, వంటివి వస్తాయన్నారు. ఎంఎల్ఎగా ఎన్నికైన నాటి నుండి కొత్తగూడెం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ముగ్గురు మంత్రుల సహాయ సహకారాలతో వందల కోట్ల నిధులు తెచ్చి పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. డివిజన్‌లలో కావలసిన స్మశానవాటికలు, అంగన్‌వాడీ కేంద్రం భవన నిర్మాణం, హెల్త్ సబ్‌సెంటర్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేశానికి పట్టుగొమ్మలు గ్రామాలని, అలాగే ప్రజాస్వామ్యానికి స్థానిక సంస్థలు ఊపిరిలాంటివన్నారు. నిస్వార్థంగా పాల్వంచకు ఎన్నికలు తీసుకొచ్చానని అన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు కొత్తగూడెం కార్పోరేషన్‌పై సిపిఐ జెండా ఎగురవేయాలన్నారు. ఇందుకు ప్రజలు సిపిఐకి మద్దతు పలకాలని,కంకీ కొడవలి గుర్తుపై ఓట్లేసి సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచినఅభ్యర్థుల భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

**- ఎన్నికలు తెచ్చిన ఘనత ఎంఎల్ఏదే...**

పాల్వంచకు ఎన్నికలు తీసుకొచ్చిన ఘనత ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావుదే అని తెలుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రత్నాకర్, అన్నారు. గత మూడు దశాబ్దాలుగా ఎన్నికలు లేకపోవటంతో పాల్వంచ అభివృద్ధి అనుకొన్న మేరకు జరగలేదన్నారు. ఎన్నికల అనంతరం పాల్వంచ అన్ని రంగాలలో అభివృద్ధి చెందటం ఖాయమన్నారు. ఎంఎల్ఏగా ఎన్నికైన నాటి నుండి ఇప్పటికే వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టిన కూనంనేనికి అన్ని వర్గాల ప్రజలు, కులమత భేదాలకు తావులేకుండా మద్దతు పలకాలన్నారు. మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికలలో కంకీకొడవలి గుర్తుపై ఓట్లేసి సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, నాయకులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, శనగారపు శ్రీనివాసరావు, వైఎస్. గిరి, ఇట్టి వెంకటరావు, నిమ్మల రాంబాబు, బిక్కూలాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు, నారాయణ, నల్లమల్ల వేణు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిపిఐ అభ్యర్థుల గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

### ఇంటింటి ప్రచారంలో సాబీర్ పాషా







**ప్రజాపక్షం/కొత్తగూడెం :** కొత్తగూడెం కార్పోరేషన్‌కు జరుగుతున్న పాలకవర్గ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల గెలుపుని ఏ శక్తి ఆపలేదని, డబ్బు రాజకీయాలకు ఈ ఎన్నికల్లో చెక్ పెడదామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని 15,49,53,59,60 డివిజన్లలో జరిగిన ఇంటింటి ప్రచారం, రోడ్ షోల్లో ఆయన పాల్గొన్నారు. ప్రధాన సెంటర్లలో జరిగిన సమావేశాల్లో పాషా మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రత్యక్షమయ్యే నాయకులతో ప్రజలకు ఒరిగేదేమీ లేదన్నారు. వారి మోస పూరిత మాటలు, తప్పుడు వాగ్దానాలు నమ్మి మోసపోవద్దన్నారు. వందేళ్లుగా ప్రజల మధ్య ఉండి సేవలు అందిస్తున్న సిపిఐని ప్రజలు ఆదరించి స్థానిక ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సహకారంతో మరింత అభివృద్ధిని సాధించేందుకు విజ్ఞతతో ఓటు వేయాలని, సుపరిపాలన సిపిఐతోనే సాధ్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థులు బండి నర్సింహా, ఇమ్రాన్ మహ్మద్, బేత అనంత లక్ష్మి, కనుకుంట్ల శాంతి, బోయిన విజయ్‌కుమార్, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐలో పలువురి చేరిక



**ప్రజాపక్షం/పాల్వంచ :** మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. 48వ, డివిజన్ సంజయ్‌నగర్ ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూరెడ్డి క్రిష్ణారెడ్డి, ఎదునూరి యాదగిరి, సాంబశివరావు, వినుకొండ శ్రీనివాస రాజు, కొంపెల్లి కోటిరెడ్డి, పట్నం ప్రసాద్, చీరాల మధు, వై. రాము, వై. క్రిష్ణ, మేతె భూపతి నాగేశ్వరరావులతో పాటు మరో 30 కుటుంబాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి శనివారం రాత్రి సిపిఐలో చేరారు. వీరికి సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా సాదర స్వాగతం పలికారు. అనంతరం సాబీర్‌పాషా మాట్లాడుతూ పార్టీలో చేరిన వారిని కంటికి రెప్పలా కాపాడుకొంటామని భరోసా ఇచ్చారు. ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు సహకారంతో కార్మికవాడ సంజయ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకొందామన్నారు. సహాయం కావాలన్నా 24 గంటలు పార్టీ కార్యాలయం తలుపులు తెరిచే ఉంటాయన్నారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ... ప్రజల మనిషి ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషికి ఆకర్షితులమై మేము నిస్వార్థంగా సిపిఐలో చేరామన్నారు. గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశామన్నారు. అయినా గుర్తింపు దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాత వారిని కాదని, పార్టీలు మారుతూ కొత్తగా వచ్చిన వారిని ప్రోత్సహించటం జరుగుతుందదని ఆరోపించారు. ఇలాంటి విధానాలతో పార్టీ పతనం అవుతుందన్నారు. ఇకనుండి సిపిఐ అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.రు. 48వ, డివిజన్‌లో సిపిఐ, తెలుగుదేశం పార్టీలు బలపరిచిన అభ్యర్థి గుగులోత్ బాలునాయక్ గెలుపు కోసం పాటుపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వి. వి. రత్నాకర్, నల్లమల్ల వేణు, కఠారు చంద్రశేఖర్, కోటేశ్వరరావు, శ్రీరామినేని మోహన్, సాళ్ళం మల్లేష్, మేకా వరప్రసాద్ పాల్గొన్నారు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు





**ప్రజాపక్షం/వైరా:** మన్సిపాల్ ఎన్నికల్లో ఓటు వేయాలని బిఆర్ఎస్ నాయకులు అడుగుతున్నారు. వారికి ఎందుకు ఓటు వేయాలని పట్టణ ప్రజలంతా ప్రశ్నించండి, ఆలోచించండని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క మల్లు అన్నారు. పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దోపిడి చేసినందుకు వారికి ఓటు వేయాలా? మనందరిని తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని 8లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు వారికి ఓటు వేయాలా అని డిప్యూటీ సిఎం ప్రశ్నించారు. ఇక చాలు వారి పరిపాలన ముగిసిపోయింది అన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక ఇళ్లు కాని, ఒక ఇంటి స్థలం కాని ఇవ్వలేదని డిప్యూటీ సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 సంవత్సరాల క్రితం ఉన్న కాంగ్రేస్ ప్రభుత్వాలే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాయి. తిరిగి ప్రజా ప్రభుత్వం వచ్చాకే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభమైందని, ఈ విషయాన్ని పేదల ఇంటికి సంబంధించిన ఏ ఇటుక పెళ్లని అడిగినా చెబుతుందని డిప్యూటీ సిఎం అన్నారు. రాష్ట్ర వనరులు, ఆస్తులు, వ్యవస్థలు ప్రజల కోసం ఖర్చు పెడతామని, మాయమాలు చెప్పే అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చి పోయింది అన్నారు. పేదలు, బడుగుల బాధలు అర్థం చేసుకునే కాంగ్రేస్ ప్రభుత్వం తిరిగి వచ్చాకే పేదలు ఆత్మగౌరవంతో తలెత్తుకొని జీవించేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని తెలిపారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఖర్చు చేస్తున్నావ్, రాష్ట్రంలో మొదటి దశలో నాలుగున్నర లక్షల నిర్మాణం జరుగుతుంది. ఇందుకుగాను రూ.22,500కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం, వారు ఆత్మ గౌరవంతో తలెత్తుకొని జీవించేలా చేస్తామన్నారు. టిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలం పాలనలో పేదలు రేషన్‌కార్డు కోసం తిరిగి తిరిగి అలిసిపోయారు. ఈ రోజు కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రేషన్‌కార్డులను మంజూరు చేశాము, రాష్ట్రంలో 1.15కోట్లు కుటుంబాలు ఉండగా 1.02కోట్లు కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన దొడ్డు బియ్యం తినలేక కోళ్ళ దానాకు ఉపయోగించేవారు. కాని నేడు కిలో రూ.50ల ఖరీఉ చేసే సన్నబియ్యాన్ని మనిషికి ఆరు కిలోల చొప్పున ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళలు రాష్ట్రంలోని ఒక మూల నుంచి మరో మూలకు ఆర్‌టిసి బస్సులో ఉచితంగా ప్రయాణం చేసేందుకు అవకాశం కల్పించాం. మహిళల పక్షాన ప్రతి నెల రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసికి డబ్బులు చెల్లిస్తుందని తెలిపారు. డబ్బులు మిగిలితే ఇంట్లో ఇల్లాలు పిల్లలు అభివృద్ధి కోసం ఖర్చు పెడతారు అన్న ఆలోచనతో 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నాం, విద్యుత్ సంస్థలకు ప్రతినెల పేదల పక్షాన ప్రభుత్వమే చెల్లిస్తుందని అని తెలిపారు. పది సంవత్సరాలు గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు. పిల్లలు చదువుకునే ఉద్యోగాల్లో స్థిరపడతారని పేద తల్లిదండ్రులు కూలి నాలి చేసి డబ్బులు పంపితే మీరు పది సంవత్సరాలు పరీక్షలు నిర్వహించలేకపోయారు అని డిప్యూటీ సిఎం యద్దేవా చేశారు. కాని ప్రజా ప్రభుత్వం రాగానే గ్రూప్ వన్ పపరీక్షను విజయవంతంగా నిర్వహించడమే కాదు, ప్రజల సమక్షంలో ఉద్యోగ పత్రాలు అందజేశామని, అదేవిధంగా గ్రూప్ టు త్రీ పరీక్షలు విజయవంతంగా నిర్వహించారు. రెండు సంవత్సరాల కాలంలో 70వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత ప్రజా ప్రభుత్వాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రేస్ కౌన్సిలర్ అభ్యర్థులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి :** మండల పరిధిలోని మర్కోడు గ్రామ పంచాయితీలో ఆదివారం సర్పంచ్ సుతారి రమాదేవి, ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, వార్డు సభ్యులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం యామిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో భారీ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజాప్రతినిధులు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. వైద్య సేవలను నిపుణులు డాక్టర్ బి నరసింహ జీవన్ కుమార్ ఎముకలు, కీళ్ల వ్యాధుల నిపుణులు, డాక్టర్ సిరశెట్టి యామిని కుమార్ చిన్న పిల్లల, నవజాత శిశువుల నిపుణులు అందించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని పేద ప్రజలకు కార్పొరేట స్థాయి వైద్యం అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమని తెలిపారు. శిబిరానికి వచ్చిన రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఎముకల సమస్యలు, పిల్లల ఆరోగ్యం, ఇతర సాధారణ రోగాలకు సంబంధించి వైద్యులు తగిన సలహాలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.